# అభివృద్ధి పథంలో అమీనాబాద్ సొసైటీ

- రూ. 1.10 కోట్లతో భవన నిర్మాణం
- 30 గ్రామాల రైతులకు ప్రాథమిక సహకార సంఘం ద్వారా సేవలు
- రైతులకు రూ. 4 కోట్ల రుణాల అందజేత



అమీనాబాద్‌లో నిర్మించిన సహకార సంఘం భవనం

చెన్నారావుపేట, అక్టోబర్ 16: మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. ఈ సొసైటీ 30 గ్రామల రైతులకు సేవలందిస్తూ.. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నది. 1955లో స్థాపించిన సహకార సంఘం గత ప్రభుత్వాల నిర్లక్ష్యంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. కేవలం ఒక గోడౌన్‌లో కార్యాలయ పనులు నిర్వహించే వారు. ఈ నేపథ్యంలో ఎనిమిది వేల సభ్యత్వాలు కలిగిన అమీనాబాద్ పీఏసీఎస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రైతులకు అనేక విధాలుగా రుణాలు, విత్తనాలు, ఎరువులు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నది. నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో చైర్మన్ మురహరి రవి రూ. 1.10 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించి సొసైటీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా ఏటా రెండుసార్లు మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తూ డబ్బులను వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. సహకార సంఘం పరిధిలోని రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు.

### పీఏసీఎస్‌ను వృద్ధిలోకి తీసుకొచ్చాం



నేను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటికి సొసైటీలో అనేక సమస్యలు ఉన్నాయి. అయినా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చాను. శిథిలావస్థలో ఉన్న కార్యాలయ భవనం, చిన్న గోడౌన్‌ను తొలగించి, రెండంతస్తుల భవనాన్ని నిర్మించాం. రైతులకు రూ. 4 కోట్ల రుణాలు అందించాం. గత నెలలో వచ్చిన రుణమాఫీ రూ. 3 కోట్లను తిరిగి రైతులకు రుణాల రూపంలో అందిస్తున్నాం.

– మురహరి రవి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్


ఖానాపురంలో మాట్లాడుతున్న సీఐ కిషన్

## ఎన్నికలకు నాయకులు సహకరించాలి: సీఐ

ఖానాపురం, అక్టోబర్ 17: వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని దుగ్గొండి సీఐ పుల్యాల కిషన్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని సూచించారు. ఇతర పార్టీల నాయకులతో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు పోలీసులు, ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో ఎస్సై మాధవ్‌గౌడ్, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 17: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం అమ్మవారు చంద్రఘంటా అవతారంలో మహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి అభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణంలో భద్రకాళీ దేవస్థానం వేదపండితుడు రామకృష్ణశర్మ శిష్యబృందంతో చండీహోమం నిర్వహించారు. అనంతరం కొడకండ్ల నాగేశ్వర్‌రావు, కుసుమ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అంచూరి కృష్ణమూర్తి, పిన్న రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, పబ్బా రమేశ్, వంగేటి గోవర్ధన్, బ్రహ్మణపెల్లి సుమన్, మాదారపు చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ

ఖానాపురం, అక్టోబర్ 17: పెద్దమ్మగడ్డకు చెందిన గద్దల శ్రీను(53) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వేణుకృష్ణ, మౌలానా, రాజు, కుమార్, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బీఆర్‌ఎస్ నేత మృతి


సోమ్లా(ఫైల్)

నర్సంపేటరూరల్, అక్టోబర్ 17: మహేశ్వరం పరిధిలోని అమృతండాకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు భూక్యా సోమ్లా(73) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, యువ నేత పిన్నింటి దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట మచ్చిక రాజుగౌడ్, మచ్చిక ఐలయ్యా, రమేశ్, రాజు, అనిల్, దేవేందర్ ఉన్నారు.


## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు


గాయపడిన వీరస్వామి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 17: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన దాసరిపల్లిలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు వల్లాల వీరస్వామి కమ్మపల్లి రోడ్డు సమీపంలో తాటిచెట్టు ఎక్కాడు. కల్లు తీస్తున్న క్రమంలో మోకు జారి కిందపడ్డాడు. దీంతో అతడి మెడ భాగంలో తీవ్ర గాయమైంది. కాళ్లూచేతులు అచేతనంగా మారాయి. వెంటనే అతడిని అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

**నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది**


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, అక్టోబర్ 17: నా జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేస్తున్నానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంతోపాటు గిర్నిబావిలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావుతోపాటు నూతనంగా ఎన్నికైన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ ఎన్నారై ప్రతినిధి రాజ్‌కుమార్, మండల కోఆర్డినేటర్ తోకల నర్సింహారెడ్డి, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కామిశెట్టి ప్రశాంత్, క్లస్టర్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

# 'పెద్దితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం'


రాణాప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 17: నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితోనే సాధ్యమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. నాగుర్లపల్లిలో మంగళవారం జరిగిన యూత్ కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పెద్దికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. నాగుర్లపల్లిలో సీసీ రోడ్లు నిర్మించారని, ఎన్టీఆర్‌నగర్ నుంచి నాగుర్లపల్లి వరకు బీటీరోడ్డుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం ఆయనను కార్యకర్తలు సన్మానించారు. సమావేశంలో సర్పంచ్ కందికొండ రజిత–రాజహంస, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సోమర్తి రాజు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, పెరుమాండ్ల కట్టస్వామి పాల్గొన్నారు.

# 'రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్వార్థం కోసమే పార్టీని వీడారు'


మాట్లాడుతున్న మదన్‌మోహన్‌రావు

నర్సంపేట, అక్టోబర్ 17: మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వ్యక్తిగత స్వార్థం కోసమే బీజేపీని వీడారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్‌మోహన్‌రావు విమర్శించారు. నర్సంపేట ఐఎంఏ హాల్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవూరి పార్టీలోకి ఒక్కడే వచ్చాడని, ఇప్పుడు బీజేపీలోకి ఒక్కడే వెళ్లాడని, అతడి వల్ల బీజేపీకి ఎలాంటి నష్టం లేదన్నారు. ఆయన తన వ్యక్తిగత స్వార్థం కోసం మూడేళ్లపాటు బీజేపీని వాడుకున్నాడని ఆరోపించారు. పార్టీ కార్యక్రమాలను అమలు చేయకుండా, కార్యకర్తలకు చేరవేయకుండా ఇంత కాలం ఆయన పని చేశారని ఎద్దేవా చేశారు. బీజేపీని విమర్శించే నైతికహక్కు ప్రకాశ్‌రెడ్డికి లేదన్నారు. సమావేశంలో గడ్డం ఆంజనేయులు, వనపర్తి మల్లయ్య, కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్‌రెడ్డి, యాకసాయిలు, బండారి వెంకటేశ్వర్లు, కొరటాల శ్రీనివాస్, పోతరాజు కార్తీక్‌రాజ్ పాల్గొన్నారు.


మర్రిపల్లిలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

## 'పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి'

దుగ్గొండి, అక్టోబర్ 17: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా యూత్ సభ్యులు పని చేయాలని పార్టీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ సూచించారు. మర్రిపల్లిలో మంగళవారం జరిగిన యూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నర్సంపేట డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపిస్తున్న పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో దుగ్గొండి ఎంపీటీసీ మోర్తాల రాజు, సర్పంచ్ ఇట్టబోయిన స్వామి, పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబీరు రమేశ్, యూత్ అధ్యక్షుడు ఆర్ అశోక్, సీనియర్ నాయకులు పెండ్లి రవి, కమ్మరి రవి, మస కుమారస్వామి, బోయిని శ్రీను, ప్రభాకర్, తలారి గణేశ్, గాజు శ్రీను, పొన్నాల లచ్చిరెడ్డి, ఈ బొందయ్య, కొల్లూరి మోహన్‌రావు పాల్గొన్నారు.

## 'ఆర్టీసీ బస్సెక్కండి.. బహుమతి పొందండి'

నర్సంపేట, అక్టోబర్ 17: ఆర్టీసీ బస్సెక్కి బహుమతి పొందాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ప్రయాణికులను కోరారు. నర్సంపేట బస్టాండ్‌లో మంగళవారం మోడల్ బతుకమ్మను ప్రారంభించారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల నగదు అందుకునే అవకాశాన్ని ఎండీ సజ్జనార్ కల్పించారన్నారు. ఈ నెల 18 నుంచి 30 వరకు ప్రయాణించే వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. ప్రయాణం అనంతరం టిక్కెట్ వెనకాల పేరు, ఊరు, మొబైల్ నంబర్ రాసి నర్సంపేట బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీడ్రా పెట్టెల్లో వేయాలని సూచించారు. స్త్రీ, పురుషులకు వేర్వేరు పెట్టెలు ఏర్పాటు చేశామని వివరించారు. ఎంపికైన ప్రతి ఒక్కరికీ రూ. 9900 నగదు అందిస్తామని వెల్లడించారు. పండుగ అనంతరం రీజియన్ పరిధిలో ఐదుగురు పురుషులు, ఐదుగులు మహిళలలను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ మేనేజర్ భవాని, ఏఎంఎఫ్ పాపిరెడ్డి, సూపర్‌వైజర్ సాంబయ్య, నర్సయ్య, స్వామి, మౌనిక, బాబురావు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 17: పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు వైభవంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు బతుకమ్మలను రంగురంగుల పూలతో పేర్చారు. అనంతరం ఆవరణలో పెట్టి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు, నృత్యాలతో హోరెత్తించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలని అధ్యాపకులు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ గోగుల సృజనారెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.